# Canara HSBC Life Insurance

# Media Coverage Report

## "ULIPs for Investment and Insurance"

## Dated: 18th March 2024

# Print

| Publication: Sakshi – Plus(Special Edition) | Page No: 1 |
| --- | --- |
| Edition: Hyderabad & Telangana | Date: 08-03-2024 |

సాక్షి

# రాబడులకు, బీమాకు యులిప్స్ ..

బీమా ధీమాతో పాటు సంపదను కూడా పెంచుకునేందుకు ఉపయోగపడే యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ (యులిప్స్) విశిష్టమైన సాధనాలు. ఇటు బీమా అటు పెట్టుబడి ప్రయోజనాలను అందిస్తాయి కాబట్టి వీటికి మంచి ప్రాచుర్యం ఉంది. సరళతరమైన యులిప్స్ సాధనాలు మార్కెట్ పెరుగుతున్నప్పుడు మరింత రాబడిని అందించగలవు, అలాగే మార్కెట్ అంతగా బాగా లేనప్పుడు మీ డబ్బుకు రక్షణా కల్పించగలవు. అలాగే, మీ దైనందిన ఖర్చుల కోసం అవసరమైతే.. క్రమం తప్పకుండా ఆదాయాన్ని అందుకునే మార్గంగా కూడా ఇవి ఉపయోగపడగలవు.



- అక్షయ్ ధండ్
లైఫ్ అపాయింటెడ్ యాక్చువేరీ
కెనరా హెచ్ఎస్‌బీసీ

యులిప్స్‌లో మరో సుగుణం ఏమిటంటే, ఇవి భవిష్యత్తు ప్రణాళికలు వేసుకునేందుకు కూడా ఉపయోగపడగలవు. ఇంటి కొనుగోలు లేదా పిల్లల చదువుల కోసం వంటి లక్ష్యాలకు నిధులను సమకూర్చుకునేందుకు సహాయకరంగా ఉండగలవు. ఇక మీ డబ్బును వివిధ రకాలుగా ఇన్వెస్ట్ చేసే వెసులుబాటును కూడా ఇవి కల్పిస్తాయి. యులిప్స్ కింద మీ డబ్బును ఎందులో ఇన్వెస్ట్ చేయాలనేది మీరు ఎంచుకోవచ్చు. స్టాక్స్ లేదా బాండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మార్కెట్లు బాగున్నప్పుడు మరింత రాబడి అందుకోవచ్చు. అదే మార్కెట్లు సరిగ్గా లేనప్పుడు రియల్ ఎస్టేట్ లేదా బంగారంలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మీ పెట్టుబడిని కాపాడుకోవచ్చు. స్థూలంగా చెప్పాలంటే ఒకవైపు బీమా భద్రత పొందుతూనే మరోవైపు తమ సంపదను కూడా పెంచుకోవాలనుకునే వారికి యులిప్స్ చక్కని సాధనాలు కాగలవు.